



"అమ్మా! నేనలా కోవెలకు వెళ్ళొస్తాను" అని చెప్తున్న కూతుర్ని మురిపెంగా చూస్తూ అలాగే నిల్చుంది వర్ధనమ్మ.

ఐదున్నర అడుగుల ఎత్తుంటుందేమో! లేత పసుపు రంగుకి ఎర్రని అంచున్న పట్టుచీర కట్టి, ఎర్రని రవిక వేసుకోవడం వల్ల తెల్లని మేని ఛాయ అస్తమిస్తున్న భాను కిరణాలు పడి వింతగా మెరుస్తూ...ఆమె అందాన్ని ద్విగుణము చేసింది. నుదుట కనీ కనిపించకుండా పెట్టిన ఎర్రని తిలకం మెరుస్తూ వుంది. చక్కని నయనాలు, గులాబీ రేకులను తలపించే అధరాలు, నవ్వితే సొట్టలు పడే బుగ్గల్ని సొంతం చేసుకున్న కాంచన బంగారు బొమ్మలా మెరిసిపోతుంది. మెడలో ముత్యాలహారం ఆమె అందానికే వన్నె తెచ్చింది.

"అమ్మా! నువ్విలా నావైపే చూస్తూ నిలబడిపోతే...నాన్నగారికి నాకు వంటెవరు చేసి పెడతారు. ఆ...నువ్వు చేసే సున్నుండలు, జంతికలు, పాయసం, పులిహోర తిని నీ ఒడిలో పడుకుని కబుర్లు చెప్పుకోవాలనే గదా... తమెరికా నుంచి పరుగెత్తుకొచ్చింది. ఇక నేను వెళ్ళిరానా..." అంటూ అడుగులు ముందుకు వేసిన కాంచన ఎదురుగా వస్తున్న తండ్రి శ్రీనివాస్‌ని చూస్తూనే...వంగి కాళ్ళకి నమస్కరించింది.


"శీఘ్రమే కళ్యాణ

## కవలలు - కాపీలు



కవలలంటే ఒకర్ని పోలి ఇంకొకరు ఉంటారని మనకి తెలుసు. కవలలుగా పుట్టినవాళ్ళని మనం నిత్యం ఎంతోమందిని చూస్తుంటాం. అలాగే ఒకేసారి ముగ్గురు, నలుగురు ... చివరకు ఏడుగురు పిల్లల్ని కన్నవాళ్ళ గురించి కూడా విన్నాం. సహజంగానే వాళ్ళు ఆరోగ్యంగా పుట్టరు కనుక ఎంతో కాలం బ్రతకరు. కాని, కవలలు దీర్ఘాయుష్షుతో బ్రతుకుతారని మనం లవకుశుల నుంచి ఈనాటి వరకూ వింటూనే వున్నాం!

ఇటీవల 'క్లోనింగ్' అనే ప్రక్రియ ప్రపంచవ్యాప్తంగా జరుగుతోంది. అంటే, ఒకే ప్రాణి శరీరం నుంచి కొన్ని సెల్సు తీసి ... లేబరేటరీలో ప్రాణప్రతిష్టకి కావల్సిన కండిషన్సు సృష్టించి దానికి అచ్చు కార్బన్ కాపీలా తయారు చేయటాన్ని 'క్లోనింగ్' అంటారు.



అయితే, ప్రస్తుతం జంతువుల విషయంలో 'క్లోనింగ్' మీద విరివిగా రీసెర్చి జరుగుతోంది. ఇప్పటికే ఓ గొర్రె నుంచి సెల్సు తీసి దానికి కాపీగా మరో గొర్రెని సృష్టించటం, దానికి 'డోల్లీ' అనే నామకరణం చేయడం జరిగింది. ప్రపంచంలో క్లోనింగ్ ద్వారా మొట్టమొదట పుట్టి ఆరోగ్యంగా పెరిగిన ప్రాణి అది!

ఇటీవల బ్రిటన్‌కు చెందిన పి.పి.ఎల్. థెరపేటిక్స్ కంపెనీ వారు ఒక పంది నుంచి సెల్స్ తీసి 'క్లోనింగ్' ద్వారా అదే పోలికగా వున్న నాలుగు పందిపిల్లల్ని సృష్టించి మరో ముందడుగు వేశారు (వాటిని పై ఫొటోలో చూడొచ్చు). "ఈ విజయం వల్ల ప్రపంచవ్యాప్తంగా మనుషులకి అత్యవసరమైన అవయవాలను 'ట్రాన్స్‌ప్లాంట్' చేయటంలో ఇకముందు ఇబ్బంది పడనవసరం లేదని పి.పి.ఎల్.చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డేవిడ్ ఆయేరిస్ అన్నారు!

**- తటవర్తి రామచంద్రరావు**

ప్రాప్తిరస్తు..." అంటూ దీవించారాయన. 'పెండ్లి' అన్న మాట విని కాస్తంత సిగ్గు పడుతూనే ముందుకు నడిచింది కాంచన.

⁂ ⁂ ⁂

గుడి చుట్టూ ప్రదక్షిణ చేసి, భక్తితో దేవునికి నమస్కరించి, అక్కడే మెట్టు మీద కూర్చుని చుట్టూ వున్న పరిసరాలను మైమరచి చూస్తూ...ఈ ప్రపంచాన్నే విస్మరించి ఏదో లోకంలో తన్మయత్వంతో విహంగంలా విహరిస్తూ "హలో కాంచనా!" అన్న సుపరిచితమైన స్వరం వినబడడంతో తల తిప్పి చూసింది.

ఎదురుగా చరణ్. అనుకోకుండా అతను తారసపడడంతో ఒకింత ఆశ్చర్యపోయినా తేరుకుని "హాయ్! చరణ్! రా...కూర్చో..."నవ్వుతూనే కాస్తంత ప్రక్కకి జరిగింది కాంచన.

ఆమె చెంత కూర్చుంటూనే "ఊc..ఇప్పుడు చెప్పు తల్లీ! మీ అమెరికా అబ్బాయిల కబుర్లు. అక్కడి వింతలు, విశేషాలు నువ్వు చెప్తూ వుంటే...ఇదిగో ఈ టెంకాయ నేను లాగించేస్తూ...వింటాను. సరేనా!" అన్నాడు చరణ్.

అతను మాట్లాడిన తీరుకి కిలకిలా నవ్వేసింది కాంచన. ఆ కబుర్లూ...ఈ కబుర్లూ చెప్పుకునేసరికి వాళ్ళకి తెలియకుండానే చాలా సమయం గడిచిపోయింది. చుట్టూ చీకట్లు ముసిరిన వేళ-

తాను లేచి కాంచనకి తన చేతినందించాడు చరణ్. ఏమాత్రం సంకోచించకుండా అతని చేతిని ఆసరాగా తీసుకుని లేచి, నిలబడి చీర కుచ్చిళ్ళను సర్దుకుంటున్న సమయంలో ఆమె చేతిని తీసుకుని చటుక్కున తన పెదవుల ముద్రని వేశాడు చరణ్. ఆ తర్వాత తన స్కూటర్ మీద కాంచనని ఎక్కించుకుని ఇంటి దగ్గర దిగబెట్టి వెళ్ళిపోయాడు.

ఆ రోజు-

కాంచన భోజనం చేస్తున్న సమయంలో...

"అరేయ్!...కాంచనా! సాఫ్ట్‌వేర్ ఇంజనీరుగా నువ్వు అమెరికాలో స్థిరపడ్డావు. ఈ ఏడాది నీకు పెళ్ళి చేద్దామనుకుంటున్నాను. పంతులు గారు కొన్ని ఫోటోలు తెచ్చి ఇచ్చారు. అందులో నీకు నచ్చిన వరుణ్ణి ఎన్నుకున్నావనుకో! ఆ అబ్బాయితో మాట్లాడే ఏర్పాట్లు నేను చేయిస్తాను. ఇందుకు నువ్వు సిద్ధమేనా?" అన్నారు శ్రీనివాస్‌గారు.

"మీ ఇష్టమే నా ఇష్టం నాన్నగారూ!" అంటూనే తన గదిలోకి వెళ్ళిపోయింది కాంచన.

⁂ ⁂ ⁂

"కాంచనా! పండుగొస్తుంది కదా! అవీ...ఇవీ...కొనాలి. షాపింగ్‌కి వెళ్ళొద్దాం రా! నీకూ బోర్ కొట్టకుండా ఉంటుంది" తల్లి మాటల్ని త్రోసి పుచ్చలేక కూడా వెళ్ళింది కాంచన.

"హాయ్...కాంచనా! నువ్వు...ఇక్కడ..."

"అమ్మ చీరలు కొందాం రమ్మంటే ...ఎలాగూ ఇంట్లో వుండి చేసేదేం లేదు గాబట్టి ఇలా వచ్చాను. అవునూ..నువ్వేంటి చరణ్! చీరల షాపుకి వచ్చావు?" ఆశ్చర్యంగా అడిగింది కాంచన.

"మా చెల్లికో శారీ తీసుకుందామని వచ్చాను. యాధృచ్ఛికంగా ఎదురు పడ్డావు. ఓ మంచి చీరని సెలెక్ట్ చేసి పుణ్యం కట్టుకో తల్లీ..." అన్నాడు చరణ్.

"ఓస్! అదెంత పని?" అంటూనే కనకాంబరం రంగుకి నేవీ బ్లూ అంచున్న శారీని తీసి చరణ్ చేతిలో పెట్టింది కాంచన.

అప్పుడే అక్కడికి వచ్చిన వర్దనమ్మగారు చరణ్‌తో "బాగున్నావా బాబూ?" అంటూ ఆప్యాయంగా పలుకరించారు.

"ఆ...బాగానే ఉన్నానాంటీ! అంకుల్, మీరు కులాసానే కదా? ఆఫీస్‌లో పర్మిషన్ తీసుకుని వచ్చానాంటీ. వెళ్తానిక" అన్నాడు చరణ్.

"ఓ మారు మా ఇంటికి రావయ్యా చరణ్!"




**"ఎగ్జిబిషన్స్" దేనికి?**

"వస్తువుల ధర" "రెండింతలు" చేసి అమ్ముకోడానికి!

✳ ✳ ✳

**"రైతు సంఘాలు" ఎందుకు?**

నీళ్ళ కోసం కొట్టుకు చావడానికి!

✳ ✳ ✳

**"ఇంద్రధనుస్సు" ఎందుకేర్పడుతుంది?**

పిల్లలు "కేరింతలు" కొట్టడానికి!

✳ ✳ ✳

**"టాక్స్ డిపార్టుమెంట్లు" ఎందుకు?**

స్వంత "అపార్టుమెంట్లు' కట్టుకోడానికి!

✳ ✳ ✳

**"పెళ్ళి" చెయ్యగానే కనబడేది?**

చేసిన "అప్పు"!

✳ ✳ ✳

**"చీకూ-చింతా" లేనిదెవరికి?**

శవానికి!

✳ ✳ ✳

**"కప్పులూ-షీల్డ్‌లూ" ఎందుకు?**

"అద్దాల బీరువా"లో పెట్టుకోడానికి!

✳ ✳ ✳

**"ఫైర్ సర్వీస్" దేనికి?**

"బూడిద కుప్పలు" ఆర్పడానికి!

✳ ✳ ✳

**"నేత్రవైద్యులు" ఎందుకోసం?**

"కళ్ళజోడు" పెట్టించడానికి!

✳ ✳ ✳

**పార్లమెంటు సభ్యుల పాలిట "వరం" ఏది?**

"కేంద్రం" యిచ్చే "రెండు కోట్ల గ్రాంటు"!

✳ ✳ ✳

**"పదవి వరిస్తే దక్కేది?**

ఏ.సీ. జీవితం!

✳ ✳ ✳

**"ఎన్నికలు" దేనికి?**

కొట్టుకు చావడానికి!

✳

---

అన్న వర్దనమ్మగారి మాటలకి "అలాగేనాంటీ! రేపు సాయంత్రమే వస్తా"నంటూనే వెళ్ళిపోయాడతను.

✳ ✳ ✳

"రావయ్యా! రా...చల్లగాలికోసమని ఇప్పుడే డాబామీదికి వెళ్ళింది కాంచన" చరణ్‌ని చూసి అన్నారు వర్దనమ్మగారు.

డాబా మీద అటు ఇటు పచార్లు చేస్తున్న కాంచన వెనుకగా వెళ్ళి ఆమె రెండు కళ్ళని తన చేతుల్తో కప్పేశాడు చరణ్.

"చిన్న పిల్లాడిలా ప్రవర్తిస్తావేంటి చరణ్!" అంటూ ముద్దుగా విసుక్కుంది కాంచన. ఇద్దరూ అక్కడే కూర్చున్నారు. విచ్చిన సన్నజాజులు తమ పరిమళాన్ని వెదజల్లుతున్న వేళ కాంచన చెప్పే కబుర్లు వింటూ...ఆమె బార్తు జడతో ఆడుకుంటూ...ఊహించనంత వేగంగా ఆమె అధరాలపై తన పెదవుల ముద్రని వేసి, తాకరాని చోట తాకి ముద్దిడుతున్న చరణ్ చెంప చెళ్ళుమనిపించింది కాంచన. ఆమె ముక్కుపుటాలు కోపంతో అదిరిపోసాగాయి.

"మిస్టర్ చరణ్! నిన్నిప్పటి వరకూ నా క్లాస్‌మెట్‌గా కాక ఒక మంచి స్నేహితునిగా భావించానే తప్ప, నా మీద నీకు కోరిక ఉన్నదని గ్రహించలేకపోయాను. నా చేతిపై ముద్దు పెడితే స్నేహానికి గుర్తు అనుకున్నాను. నన్ను ఇంటి వద్ద డ్రాప్ చేస్తే తోబుట్టువు కన్నా మిన్నగా ఊహించుకున్నాను. చీర సెలెక్ట్ చేయమంటే నీ సోదరిగా విలువిచ్చావనుకున్నాను. తప్ప నీ మనసులోని భావాలకు రూపాలనుకోలేదు. అయినా నీకు పెళ్ళయింది. ఇద్దరు బిడ్డలకు తండ్రివి కూడా. ఇలా ప్రవర్తించడం ఏమాత్రం బాగాలేదు. నాకు నీమీద గౌరవం వుంది. నీవంటే అభిమానం ఉంది గానీ, అది మానాన్ని పోగొట్టుకునేది మాత్రం కాదని గుర్తుంచుకో. ఈ విషయాన్ని ఇంతటితో మర్చిపోయి, ఫ్రెండ్‌లా మిగిలిపోవాలంటే రాత్రి ఎనిమిదింటికి ఫోన్ చెయ్. లేదంటే...గుడ్‌బై" అంటూ విసవిసా క్రిందికి వెళ్ళిపోయింది కాంచన.

✳ ✳ ✳

కాంచన మనసంతా వికలమైపోయింది. ఎదుటి వ్యక్తిలోని భావాలను పసిగట్టకుండా చనువుగా మెలిగినందుకు తన్ను తానే నిందించుకుంది. ఇకపై ఎవరితోనూ చనువుగా ఉండకూడదని నిశ్చయించుకున్న సమయంలో మ్రోగింది ఫోను.

ఆ ఫోనుని చేతిలోకి తీసుకుని 'హలో!' అంది.

"హలో! కాంచనా! నేను చరణ్‌ని. నీకో మంచి ఆప్తునిలా ఉండాలని నిర్ణయించుకున్నాను. నన్ను మన్నిస్తావు కదూ! ఇక ముందెన్నడూ అటువంటి పరిస్థితిని రానివ్వను. నన్ను నమ్ముతావనే ఆశిస్తున్నాను. ఉంటాను!" అని ఫోను పెట్టేశాడు చరణ్.

మనసంతా దూదిలా తేలిపోతుంటే నిశ్చింతగా నిద్రాదేవి ఒడిలో ఒదిగిపోయింది కాంచన.

✳